## పశుసంవర్ధక శాఖపథకాలు అమలుపైసమీక్ష

### పశుసంవర్ధక శాఖఏడిగణపతి రావువెల్లడి



గరుగుబిల్లి, ఫిబ్రవరి28, మేజర్ న్యూస్: పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వం అమ లు చేస్తున్న పథకాలపై మండల కేంద్రంలోని ఏరియా పశువైద్య శాలలో బుధవారం ఆయా గ్రామాల పశుసంవర్ధక శాఖ అధికారులతో సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గరుగుబిల్లి ఏరియా పశు వైద్యశాల అసి స్టెంట్ డైరెక్టర్ బి గణపతిరావు మాట్లాడుతూ గ్రామాల్లో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న పథకాలను నిర్దేశించిన సమయంలో గా రైతులకు అందజేయాల్సి ఉందన్నారు. మండల పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్ సురేష్ కుమార్ మాట్లాడుతూ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయాల్సి ఉంటే త్వరితగతిన పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ సమావేశంలో పశువైద్య సిబ్బం ది మంత్రబుడ్డి శ్రీరాములునా యుడు, ఏ వెంకటి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి గుడివాడ పై వంగలపూడి

# అనిత చేసిన వ్యాఖ్యలను ఖండించిన జడ్పిటిసి

పాయకరావుపేట ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్:రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పై తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, పాయకరావుపేట మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత చేసిన వ్యాఖ్యలను జడ్పిటిసి లంకా సూర్యనారాయణ తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా పాయకరావుపేట వైకాపా మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశం లో ఆయన మాట్లాడుతూ అద్దురోడ్డు లో జరిగిన సిద్ధం సభలో ఐ.టీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడిన మాటలను అనిత తప్పుగా అర్థం చేసుకున్నారని అన్నారు.తెలుగుదేశం పార్టీ,నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు ఏం చేశారో తెలపాలని, పోనీ ఐదేళు ఎమ్మెల్యేగా చేసిన అనిత నియోజకవర్గంలో ఏమి అభివృద్ధి చేసిందో తెలపాలని అన్నారు.వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి గురించి తాను చెప్పగలనని,చర్చకు వంగలపూడి అనిత సిద్ధమా అని సవాల్ విసిరారు.పెద్ద స్థాయి వ్యక్తుల గురించి మాట్లాడేటప్పుడు గౌరవంగా మాట్లాడాలని లేదంటే ప్రజలే ఓట్ల రూపంలో టిడిపికి బుద్ధి చెప్తారని



అన్నారు. 2024 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది వైసిపి ప్రభుత్వమేనని,టిడిపి ఓటమి ఖాయమని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో జొన్నకూటి సూరిబాబు,సలికే అచ్చిరాజు,బోడపాటి గోవిందు, వేమగిరి లక్ష్మణరావు,తుమ్మలపల్లి సతీష్,గుల్లా నాగు,కుంద్రపు శ్రీనివాసరావు,కాకాడ కృష్ణ,పులి సీతారత్నం,నెలపర్తి నాగరాజు,రావాడ బాబ్జి,చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఏర్పాటుచేసిన కుళాయి కనెక్షన్లను ప్రారంభించిన డిప్యూటీ స్పీకర్



విజయనగరం టౌన్, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్:నగరంలోని 46,45, 48 డివిజన్లో నూతనంగా ఏర్పాటుచేసిన కుళాయి కనెక్షన్లను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ప్రారంభించారు. ఈరోజు ఆయా ప్రాంతాలకు చేరుకున్న ఆయనకు స్థానిక నాయకులు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. కణపాక, కేఎల్ పురం, గాజులరేగ ప్రాంతాలలో కొళాయి కనెక్షన్లు ప్రారంభించి ప్రజలకు నీటి వసతిని కల్పించారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రజలకు తాగునీటికి ఇబ్బంది లేకుండా అవసరమైన కుళాయి కనెక్షన్లను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. మౌలిక సదుపాయాలతో పాటు కనీస అవసరాలను తీర్చడంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. 48వ డివిజన్ కార్పొరేటర్ నడిపిల్లి ఆదినారాయణ, పిఎసిఎస్ డైరెక్టర్ మధు మాట్లాడుతూ తమ ప్రాంతాలలో ఎన్నో ఏళ్లుగా నీటికి ఇబ్బందులు ఎదుర్కొనే వారని అన్నారు. సమస్యను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే సమస్య పరిష్కారానికి చొరవచూపారన్నారు. ఐదేళ్లలో నగరం ఎంతో అభివృద్ధి చెందిందని మరో 5 ఏళ్లపాటు ఆయనకు అవకాశం ఇస్తే మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతూ సమస్యలు లేని నగరంగా తీర్చిదిద్దుతారనడంలో అతిశయోక్తి లేదన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ లయాయాదవ్, స్థానిక కార్పొరేటర్లు బొద్దూరు గోవిందమ్మ, తాళ్లపూడి సంతోషి కుమారి,పట్నాన పైడిరాజు, వైసీపీ నాయకులు కనుగల రాజా, బొద్దూరు లక్ష్మణరావు, తాళ్లపూడి పండు, జోనలి ఇంచార్జి తమ్ము తదితరులు పాల్గొన్నారు

## సీతంలో ఘనంగా జరిగిన జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



విజయనగరం టౌన్, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్: స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలకు సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ, కెమిస్ట్రీ ప్రొఫెసర్ డాక్టర్ ఎం. శరత్ చంద్ర బాబు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 జాతీయ సైన్స్ దినోత్సవ నేపథ్యమైన "ఇండిజెనస్ టెక్నాలజీ ఫర్ వికసిత్ భారత్" గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో గెలిచిన విద్యార్థులకు ముఖ్య అతిథి చేతులు మీదుగా బహు మతులు ప్రధానం చేయడం జరిగిందితదనంతరం కాలేజీలోని సైన్స్ అధ్యా పకులకు జ్ఞాపికలు అందజేశారుకళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి.శశి భూషణ్ రావు ముఖ్య అతిథిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో మొదటి సంవత్సరం విభాగాధిపడాక్టర్ కె.శ్రీలత, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టి.డి. వి. ఏ. నాయుడు, ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## టీడీపీ పార్టీకి ఓటు వేయ్యండి

### మాజీ సర్పంచ్ శ్రీనివాస్



నక్కపల్లి:(మేజర్ న్యూస్) టిడిపి పార్టీ కి ప్రతి ఒక్కరు ఓటు వేసి,అభివృద్ధికి సహకరించాలని మాజీ సర్పంచ్,నియోజక వర్గ మత్స్యకార నాయకులు పిక్కి శ్రీనివాసరావు అన్నారు.బుధవారం రాజయ్యపేటలో బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి టిడిపి మినీ మేనిఫెస్టోలోని పథకాలను వివరించారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలను వర్తింపజేస్తారన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని ప్రతి ఒక్కరు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు,ఎంపీటీసీ సత్తియ్య, జనసేన గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పై రావివలసలో ఇంటింటిప్రచారం



గరుగుబిల్లి, ఫిబ్రవరి28, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని అరకు పార్లమెంటు తెలుగు యువత ఉపాధ్యక్షులు మరియు రావివలస ఎంపిటిసి సభ్యులు కోట భరత్ కుమార్ (సుమన్) అన్నారు. మండల పరిధిలోని రావివలస గ్రామంలో శంఖారావం కార్య క్రమంలో భాగంగా క్లస్టర్ ఇన్చార్జిలతో కలిసి డోర్ టు డోర్ వెళ్లి తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో సూపర్ సిక్స్ గురించి వివరించారు. ఈసంద ర్భంగా భరత్ కుమార్ మాట్లాడుతూ ఉపాధి అవకాశాలు లేదా నెలకు మూడు వేల రూపా యలు నిరుద్యోగ భృతి అందజేయడం, అదేవిధంగా స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి పది హేను వేల రూపాయలు చెల్లించడం జరుగు తుందన్నారు. ప్రతి రైతుకు ఏటా20 వేల రూపా యలు ఆర్థిక సహాయం అందజేయడం జరుగు తుందన్నారు. ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళ లకు ఉచిత బస్సు ప్రయాణం తదితర కార్య క్రమాల గురించి ప్రజలకు తెలియజేయడం జరిగిం దన్నారు. ఈకార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గొర్లి కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## అగ్రవర్ణాల్లో కూడా నిరుపేదలు ఉన్నారు

# నిరుపేదల కులం, మతం పేదరికమే

### వారికి అండగా, చేదోడుగా నిలవాలి- బైరా ఫౌండేషన్ చైర్మన్ దిలీప్ చక్రవర్తి



అనకాపల్లి, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్: అగ్రవర్ణాల్లో కూడా నిరుపేదలు ఉన్నారని, కాపుల్లో కూడా చాలా మంది ఆర్థికంగా వెనుకబడే ఉన్నారని, నలుగురైదుగురు సంపన్నులు ఉంటే వారంతా అగ్రవర్ణాలు అనడం సరికాదని బైరా ఫౌండేషన్ చైర్మన్ దిలీప్ చక్రవర్తి బైరా అన్నారు. బుధవారం ఆయన నేటి దిన పత్రిక సూర్య ప్రతినిధితో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తం మీద అగ్రవర్ణాల్లో కూడా చాలా వరకు ఆర్థికంగా వెనుకబడే ఉన్నారని అన్నారు. ఉదాహరణకి కాపుల్లో కూడా ఎంతో మంది ఆర్థికంగా వెనుకబడే ఉన్నారని, ఒక్క కాపులనే కాదు అన్ని కులాల్లో కూడా ఆర్థికంగా వెనుకబడ్డ వారెందరో ఉన్నారని, వారికి అండగా, చేదోడుగా వ్యాపార వేత్తలు, పారిశ్రామిక వేత్తలు నిలవాలని, వారందరూ ఆత్మగౌరవంతో పరిపూర్ణమైన జీవనం సాగించేందుకు సహకరించాలని అన్నారు. ఇటీవల అనకాపల్లి జిల్లా పర్యటనలో భాగంగా ఎంతోమంది నిరుపేదలను నేరుగా కలవడం, వారి సమస్యలను తెలుసుకున్నానని అన్నారు. అనకాపల్లి జిల్లాలోని కాపుల్లో కూడా ఆర్థికంగా వెనుకబడ్డ వారు ఎందరో ఉన్నారని, మా కుటుంబంలో, మా బంధువుల్లో కూడా చాలా మంది నిరుపేదలే ఉన్నారని, వాళ్లకు అండగా, చేదోడుగా మా వంతు సహాయ సహకారాలు అందిస్తున్నామని అన్నారు. అలాగే అన్ని ప్రాంతాల్లో ఆర్థికంగా వెనుకబడిన వారిని కలిశానని, ఎక్కడైనా నిరుపేదల కులం, మతం పేదరికమే అని అన్నారు. పేదరిక నిర్మూలనకు ప్రతి ఒక్కరూ చేయందించాలని ఆయన కోరారు

17 సూర్య
శ్రీకాకుళం

# ఫీజులు పేరిట వేధిస్తే కఠిన చర్యలు

## ఎస్పిపిసిఆర్ సభ్యులు సీతారాం



శ్రీకాకుళం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్: ఫీజులు బకాయిలు, హాజరు సరిపడలేదన్న సాకుతో రాష్ట్రంలోని ఏ ఒక్క ఇంటర్మీడియట్ విద్యార్థికైనా హాల్ టికెట్ నిరాకరిం చినట్లు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ దృష్టికొ చ్చినా సంభందిత కార్పొరేట్, ప్రైవేటు కళాశాల గుర్తింపు రద్దుతో పాటు ఆయా యాజమాన్యాలపై వివిధ సెక్షన్ల క్రింద కేసులు నమోదు చేసేలా అన్ని జిల్లాల ఇంటర్మీడియట్ అధికారులకు సిఫారసులు చేసేందుకు కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు నేతృత్వంలో సిద్ధంగా ఉన్నామని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఎస్పిపి సిఆర్) సభ్యులు గొండు సీతారాం అన్నారు. బుధవారం విడు దల చేసిన పత్రికా ప్రకటనలో సీతారాం మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ లో భాగంగా ఈ ఏడాది ఇంటర్మీడియట్ బోర్డ్ ప్రత్యేక వెబ్సైట్ ద్వారా నేరుగా హాల్ టికెట్లు జారీ ప్రక్రియ ప్రారంభించిందని దీనిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు గుర్తెరిగి ఈ వెబ్సైట్ ద్వారా హాల్ టికెట్లను పొందే వెసులు బాటు కల్పించిందని అన్నారు,కళాశాలల యాజమాన్యాలు వేధింపులకు గురి చేస్తున్నట్లు ఫిర్యాదులుంటే apscpcr2018@gmail.com మెయిల్ కు పంపిస్తే చర్యలకు ఉపక్రమిస్తామని అన్నారు.

# ఈవీఎం గోడౌన్లను తనిఖీ చేసిన కలెక్టర్



శ్రీకాకుళం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్: జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోడౌన్లను జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జీలాని సమూన్ తనిఖీ చేశారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు బుధవారం మధ్యాహ్నం ఆయన ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్లను క్షుణ్ణంగా పరిశీలించారు. గోడౌన్ లో ఏర్పాటుచేసిన రక్షణ వలయాన్ని, పరిశీలించి భద్రతా చర్యలను గురించి సమీక్ష చేశారు. ఈవీఎంలను భద్రపరిచిన తీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేసి పర్యవేక్షణ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం గణపతిరావు, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ కూర్మారావు, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# గీతాంజలి పాఠశాలలో సైన్స్ డే సంబరాలు



నరసన్నపేట, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్: సర్ సివి రామన్ జన్మదినాన్ని పురస్కరించుకొని నరసన్నపేట పట్టణంలోని గీతాంజలి పాఠశాలలో సైన్స్ డే సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థిని విద్యార్థులు చక్కనైన ప్రతిభతో సృజనాత్మకత జోడించి సుమారు 110 కి పైగా సైన్స్ ప్రాజెక్టను తయారుచేసి ప్రదర్శించారు. ఈ ప్రదర్శనను నరసన్నపేట పట్టణంలోని అన్ని పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు సందర్శించారు. తాము రూపొందించిన ప్రాజెక్టుల పనితీరు ఉపయోగాలను ఇతర పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు విశ్లేషణాత్మకంగా వివరించిన గీతాంజలి విద్యార్థులు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన కరస్పాండెంట్ ఆర్. శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులు కె.వి శివప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులు "లో కాస్ట్ మోర్ ఎఫెక్ట్ "ఉన్నాయని, అత్యంత ప్రతిభతో తయారుచేసి అబ్బురు పరిచారని, దీని ద్వారా పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకత వెలికి తీయవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తి తీర్చిన టిడిపి ఇన్చార్జ్ గౌతు శిరీష

## సొంత నిధులతో పవర్ బోర్ ఏర్పాటు



పలాస, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్: మందస మండలం సరియాపల్లి ప్రజల తాగునీటి కష్టాలు తీర్చిన రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి పలాస ఇంచార్జీ గౌతు శిరిష. గ్లో సంస్థ ద్వారా ని ధులు వెచ్చించి పవర్ బోర్ ఏర్పాటు చేశారు. ఇదే బోర్ కొసం యం. పి. నిధులు కొ సం పంచాయితీ అనుమతి కోరగా. వైసిపి సర్పంచ్ అనుమతులు ఇవ్వక పోగా ఎలా చేస్తారని బెదిరింపు చర్యలు కు చేపట్టారని గ్రామస్తులు వాపోయారు. అభివృద్ధి చేయడం చేతకాని ఈ ప్రభుత్వం ప్రతి పక్షంలో ఉండి మేము చేసే అభివృద్ధి పనులకు అనుమతులు ఇవ్వకుండా అ డ్డుకోవడం పై గౌతు శిరీష ఆవేదన వ్యక్తంచే శారు. గ్లో సంస్థ రెండు లక్షలు వితరణ చేయగా గ్రామస్తులు కొంత మొత్తం విరరాలు చేకరించి పవర్ బోర్ ఏర్పాటు చేశారు. నేడు గౌతు శిరీష తో ప్రారంభోత్సవం చేశారు. పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ మా దాహార్తి తీర్చిన శిరిషమ్మ కు ఋణపడి ఉంటా మని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎక్స్ సర్పంచ్ నోరియా హరిబంధు, ఎక్స ఎంపీటీసీ కలియ దశరథ, గ్రామ పార్టీ అధ్యక్షులు బాడపల్లి ఆనందరావు, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి బత్తిని గణపతి, మరియు మండల ముఖ్య నాయకులు భావన దుర్యోధన, లబ్బా రుద్రయ్య, దాసరి తాతారావు, కొనరి తులసి రావు, మండల లాచయ్య, కరగన వాసు, సిర్ల కృష్ణ రావు, తమిరియ భాస్కరరావు, మూడిమించి నవీన గ్రామ ప్రజలు మరియు మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# శాస్త్రీయ ఆలోచనలతోనే సమాజ అభివృద్ధి

- శ్రీ జ్ఞాన జ్యోతి పాఠశాల యాజమాన్యం
- సైన్స్ ఉపాధ్యాయులకు గౌరవ సన్మానం
- విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభా పరీక్ష




నరసన్నపేట, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్: జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా శ్రీ జ్ఞానజ్యోతి స్కూల్ ఆవరణలో జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు సైన్స్ డే ఆకారంలో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులకు సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించి ప్రథమ, ద్వితీయ బహుమతులను యాజమాన్యం చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజ్మెంట్ సభ్యులైన బోర రామారావు, వెలమల భాస్కరరావు, తర్ర సత్యనారాయణ, పాగోటి లక్ష్మి విద్యార్థులకి సైన్స్ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు మానవ మనుగడకు సైన్స్ ఎంతో అవసరమని, శాస్త్రి ఆలోచనలతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులైన సత్యనారాయణ, శివ, శేఖర్, నవీన్, దీప్తి, మధు కుమారి, శాంతి, శ్రీదేవి, విజయలక్ష్మి, నరేష్ లకు పాఠశాల యాజమాన్యంగౌరవసన్మానం నిర్వహించారు.

# బుల్లి శాస్త్రవేత్తల వినూత్న ఆలోచన

## విజ్ఞాన విద్యానికేతన్‌లో సైన్స్ సంబరాలు



నరసన్నపేట, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్: నరసన్నపేట పట్టణంలోని విజ్ఞాన్ విద్యానికేతన్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు జాతీయ సైన్స్ దినాన్ని పురస్కరించుకొని రూపొందించిన సైన్స్ ప్రాజెక్ట్ లు పలువురిని ఆకర్షించాయి. 8వ తరగతి విద్యార్థులు రూపొందించిన రోడ్ సేఫ్టీ అలారం ఆలోచనాత్మకంగా ఉంది. ప్రమాదపు మలుపులలో వాహనాలు ఢీకొట్టకుండా ఉండేందుకు అలారం ఉపయోగించి వచ్చే వాహనాన్ని సూచించే విధానం వినూత్నంగా రూపొందించి ప్రదర్శించారు. విండ్ ఆధారిత పవర్ ఎనర్జీ ను రోడ్డుపై ప్రయాణం చేసే వాహనాల ద్వారా ఉత్పత్తి చేయవచ్చునని ఆలోచన, చంద్రయాన్ ప్రయోగాలు, అడ్జస్టెంట్ బ్రిడ్జ్, శక్తి ఆధారిత పవర్ ఉత్పత్తి, వాటర్ ప్యూరిఫికేషన్, కాలుష్య నివారణకు విద్యార్థుల రూపొందించిన ప్రాజెక్టులు పలువురు ఆకర్షించాయి.ఈ ప్రాజెక్టులను ఇతర పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు సందర్శించారు. ఈ ప్రదర్శనలో విద్యార్థులతో పాటు పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బిజెపితోనే దేశ అభివృద్ధి

- మోడీకి అండగా నిలవండి
- నియోజకవర్గ కన్వీనర్ గొద్దు భాగ్యలక్ష్మి



పోలాకి, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్: పోలాకి మండలం చిన్న కొవిరి పేట, గుప్పెడుపేట, గుల్ల వానిపేట, జోగంపేట, కొ త్తరేవు, కోయిరిపేట, రాజారాంపురం గ్రామాలలో ప్రజా పోరు కార్యక్రమం నిర్వహించి గ్రామస్తులకు కేంద్రప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి, కేంద్రంలో మరో క్కసారి, రాష్ట్రంలో ఒకసారి బీజేపీ ప్రభుత్వాన్ని అధికారం లోకి తీసుకు రావాలని విజ్ఞప్తి చేస్తూ, దేశ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని, గత పది ఏళ్ల పరిపాలన విధానంచస్తే దేశ ప్రజలందరికీ అర్థమవుతుందని, మోడీ నాయకత్వాన్ని బలపరచి ప్రజలందరూ మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట అసెంబ్లీ కన్వీనర్ గొద్దు భాగ్యలక్ష్మి, కో – కన్వీనర్ కరుకోలా రామారావు, మోర్చా స్టేట్ మెంబర్ డి .రాజకు మార్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యులు కిల్లి లక్ష్మణరావు, జిల్లా ఉపాధ్యక్షులు కె. మణెమ్మ,జిల్లా కార్యవర్గ సభ్యులు బుద్ధ రాంబాబు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు సీపాన కృష్ణమూర్తి, పోలాకి మండల అధ్యక్షులు. కృష్ణారావు,జలుమూరు మండల అధ్యక్షుడు కె. రమణ మూర్తి, గోంటి సింహాచలం, పోలాకి మండలం ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, దుర్గాప్రసాద్, ఎర్రంనాయుడు గ్రామ పెద్దలు, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులు అధిక దిగుబడులు సాధించేలా అవగాహన కల్పించాలి

## - స్మార్ట్ అగ్రికల్చర్ స్కూల్ ప్రారంభం
## - మంత్రి బొత్స సత్యనారాయణ



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** రైతులు అధిక దిగుబడులు సాధించేలా వారిలో అవగాహన కల్పించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. బుధవారం ఉదయం సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో ఆయన స్కూల్ ఆఫ్ స్మార్ట్ అగ్రికల్చర్, రైతు సమ్మేళనం కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన రైతులనుద్దేశించి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఎక్కువ మంది వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తొన్నారని గుర్తు చేశారు. వారికి మేలైన పంటల సాగుకు అవసరమైన మెలకువలను నేర్పాలన్నారు. కాగా, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్య, ఆరోగ్యం, వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యతని స్తున్నార న్నారు. వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ డి.ఎన్.రావు మాట్లాడుతూ తక్కువ రసాయ నాలతో పంటలు పండించే విధానంపై రైతుల్లో అవగాహన కల్పిస్తామన్నారు. పర్లాకిమిడిలో మాదిరిగా ఇక్కడ కూడా రైతు సమ్మేళనానికి శ్రీకారం చుట్టామన్నారు. నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు మాట్లాడుతూ రైతు దేశానికి వెన్నెముక వంటి వారని వ్యవసాయంలో మెలకువలు తెలుసు కొని మేలు రకం పంటలు పండించేలా వారిలో అవగాహన కల్పించా లన్నారు. దీనికి ముందర విశ్వవిద్యాలయంలో అమలు చేస్తొన్న నైపుణ్య కార్యక్రమాలు, అత్యాధునిక ప్రయోగశాలలు, స్టాళ్లను మంత్రి బొత్స సత్యనా రాయణ తిలకించారు. వీటి గురించి వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ డి.ఎన్.రావు వివరించారు. కృషి జాగ్రన్ సహకారంతో స్మార్ట్ అగ్రికల్చర్ స్కూల్, రైతు సమ్మేళనం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్సీ డాక్టర్ పి.విఎస్.సూర్యనారాయణ రాజు, బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు, ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత కుమార్ మహంతి, రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి, యాజమాన్య ప్రతినిధి ఎస్.రవీంద్ర, కృషి జాగ్రన్ సిఇఒ డొమినిక్, డీన్ అగ్రికల్చర్ డాక్టర్ పుష్పలత , డీన్ ప్రొఫెసర్ పీఎస్వీ రమణారావు, డీన్ ప్రొఫెసర్ ఎం.ఎల్.ఎన్. ఆచార్యులు, డీన్ డాక్టర్ సన్నీ డియోల్, డీన్ ప్రొఫెసర్ మురళీ, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్.ఎస్.వర్మ , వివిధ కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల మేధస్సుకు అభినందనలు




**రావికమతం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా బుధవారం మండల కేంద్ర సాధన హై స్కూల్, మాంటిసోరి హై స్కూల్ విద్యార్థులు సంయుక్తంగా రూపొందించిన వైజ్ఞానిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రతినిధులు గొర్ల అగ్ని, కొప్పాక శేషు లు విద్యార్థులను అభినందించారు.

# సంగాం సంగమేశ్వరుని ప్రసాదాల వేలం పాట



**వంగర ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్:** 81 వేల రూపాయలకు పాడిన సంగం నాయుడు సంగాం సంగమేశ్వర స్వామి మహాశివరాత్రి మహొత్స వాల సందర్భంగా ఆలయంలో సంగమేశ్వర స్వామి ప్రసాదాలను అమ్ముకొ నుటకు పులిహొర, లడ్డుకి సంబంధించిన వేలం పాట ఇటీవలనే నిర్వహించడం జరిగింది. ఈ పాటలో సంగాం గ్రామానికి చెందిన గొర్రెల సంగం నాయుడు ఈ పాటను దక్కించుకున్నాడు.

# రూ.29.32 కోట్ల రైతు భరోసా నిధులు జమ

## సున్నా వడ్డీ క్రింద 27,905 మంది రైతులకు రూ.5.23 కోట్లు



**పార్వతీపురం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** రైతు భరోసా - పిఎం కిసాన్ పథకం క్రింద 2023-24 సంవత్సరానికి జిల్లాలో 1,46,016 మంది రైతులకు 29 కోట్ల 32 లక్షలు రూపాయలు రైతు ఖాతాల్లో జమ అయ్యింది. రైతు భరోసా - పి.ఎం.కిసాన్ 5వ సంవత్సరంలో రెండవ విడత నిధులను ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి బుధవారం రైతుల ఖాతాలలోకి నేరుగా జమచేసారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన జిల్లా స్థాయి రైతు భరోసా - పిఎం కిసాన్ పథకం నిధుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ లబ్దిదారులకు నమూనా చెక్కును అందజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో 1,46,016 మంది రైతు కుటుంబాలకు లకు 29.32 కోట్ల రూపాయలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం రైతులకు కావలసిన అన్ని సేవలను రైతుభరోసా క్రేంద్రాల ద్వారా అందిస్తున్నదని, రైతు వేసిన పంటలకు సంబంధించి సేవలు పొందుటకు పంటలు పండించే రైతు లందరు ఇ-క్రాప్ బుకింగు చేయించుకోవాలని తెలిపారు. సున్నా వడ్డీ క్రింద 27,905 మంది రైతులకు 2021 - 22 రబీ సీజన్, 2022 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి రూ.5.23 కోట్లు జమ చేశారు. లబ్దిదారులు నగదు జమ పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రతీ ఏటా అన్న మాట ప్రకారం జమ చేసి రైతులను ఆదుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కె రాబర్ట్ పాల్, లబ్ధిదారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చీపుర్లపాడులో జాతీయ సైన్స్ దినోత్సవం



**కోటబొమ్మాలి, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా చీపుర్లపాడు ప్రాథమికోన్నత పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ పిల్లల చేత ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు తమ ప్రతిభను చూపించగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు చిన్నారావు, సైన్స్ ఉపాధ్యాయురాలు రోజా రాణి, యన్.శ్రీనివాసరావు, ఐ.శ్రీనివాసరావు, కె.రాఘవరావు, యస్.మోహనరావు పాల్గొన్నారు.

# కైట్స్ విద్యవిహార్ స్కూల్లో సైన్స్ ఎక్సిబిషన్

## - 120 ప్రోజెక్టుతయారుచేసి ఆకట్టుకున్న విద్యార్థులు
## - విద్యార్థులను ఆబినందిన పలువురు అధికారులు, నాయకులు



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన అచ్యుతాపురం లో ఉన్నటివంటి కైట్స్ విద్యా విహార్ స్కూల్ నందు " సైన్స్ ఎక్సిబిషన్ అందరినీ అలరించింది. విద్యార్థులు టీచర్ల యొక్క సహకారం తో సుమారు 120 ప్రాజెక్టులు తయారు చేసి చాలా వివరంగా ప్రేక్షకులకు ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన అనకాపల్లి జిల్లా సబ్ డివిజన్ డిఎస్ పి కె.వి సత్యనారాయణ పిల్లల యొక్క శాస్త్రీయ విజ్ఞానాన్ని కొనియాడారు కైట్స్ స్కూల్ టీచర్స్‌ను అభినందించారు. అలాగే ఈ కార్యక్రమానికి అతిథిలుగా విచ్చేసిన బార్క్ శాస్త్రవేత్త సుభ్రజిత్ గుయ్న్, ఎమ్ ఇఓదేవరాయలు, ఎంపీపీ కోన సంధ్య బుజ్జి, అచ్యుతాపురం సర్పంచ్ విమలా నాయుడు, రామన్నపాలెం సర్పంచ్ డ్రీమ్స్ నాయుడు, ఇషాన్ హాస్పిటల్ ఎమ్ డి వెంకట్ కైట్స్ కాలేజీ కరెస్పాండంట్ రెడ్డి చిరంజీవి, మాజీ సర్పంచ్ రెడ్డి అప్పలనాయుడు ,మెడిరైజ్ హొస్పిటల్ ఎమ్ డి జగదీష్ , వెదురువాడ ఉప సర్పంచ్ రాజేష్ వర్మ, పిల్లలు చేసిన ప్రాజెక్ట్స్ ను వీక్షించి అభినందించారు. కైట్స్ స్కూల్ కరెస్పాండంట్ రెడ్డి గణేష్ మాట్లాడుతూ టీచర్లు మరియు తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహిస్తే భవిష్యత్తులో చాలా ఉన్నత శిఖరాలను అధిరోహించగలరు అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ స్కూల్ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులు చేసిన ప్రాజెక్ట్స్ చూసి వారి ప్రతిభను కొనియాడారు.

# అవరాజాం గ్రామంలో పారిపిల్లమ్మతల్లి జాతర ఘనంగా నిర్వహించారు



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 28, మేజర్‌న్యూస్:** మండలంలో అవరాజాం పంచాయితిలో వెలిసి యున్న శ్రీ పారిపిల్లమ్మతల్లి పండగ మహొత్సవం సందర్భంగా మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయం వద్ద మహిళలు చిడతలు వేశారు.బారీ స్థాయిలో మందుగుండు ప్రదర్శించా రు జి.ఎ.ఎస్ ఎస్.కె.. వీరు యువత ఆధ్వర్యంలో ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ సర్పంచ్ వియ్యపు నానాజీ, తేటకాల శ్రీను వాసరావు,కె.విస్సన్ననాయుడు,నర్మల శ్రీను వాసరా వు, కె.అప్పారావు, రవికుమార్ యువకులు మహిళలు పాల్గొన్నారు.

